యోగాతో ఆరోగ్యం


గచ్చిబౌలిలోని సైబరాబాద్ కమిషనరేట్‌లో పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో యోగా చేస్తున్న పోలీసులు


కొండాపూర్‌లోని 8వ బెటాలియన్‌లో యోగా చేస్తున్న పోలీసు సిబ్బంది


బొటానికల్ గార్డెన్‌లో యోగా డేలో పాల్గొన్న వాకర్స్, ఇతరులు


గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో యోగా చేస్తున్న అధికారులు, సిబ్బంది


మసీదుబండలోని బీజేపీ కార్యాలయంలో యోగాసనాలు వేస్తున్న దృశ్యం


టెలికామ్‌నగర్‌లోని జీహెచ్‌ఎంసీ పార్కులో యోగాసనాలు వేస్తున్న స్థానికులు


కొండాపూర్‌లోని శారదా ఉన్నత పాఠశాలలో యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు


మాదాపూర్ మెడికవర్ ఉమెన్, చైల్డ్ ఆసుపత్రి ఆవరణలో యోగా చేస్తున్న సిబ్బంది

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం శేరిలింగంపల్లిలో పలుచోట్ల యోగా డేను నిర్వహించారు. ఇందులో భాగంగా పలు చోట్ల యోగాసనాలు వేశారు. సైబరాబాద్ కమిషనరేట్, ఆస్పత్రులు, కార్యాలయాలు, బొటానికల్ గార్డెన్‌లో యోగా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్కీ డైరెక్టర్ డాక్టర్ జి రామేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచానికి యోగాను పరిచయం చేసింది భారతదేశమేనని గుర్తు చేశారు. యోగాతో ఆరోగ్యం కలుగుతుంద న్నారు. ఈ ఏడాది 'యోగా ఫర్ సెల్ఫ్ అండ్ సొసైటీ' థీమ్‌తో నిర్వహిస్తున్నామని తెలిపారు.

– గచ్చిబౌలి/రాయదుర్గం

ధ్యానంతో మానసిక ప్రశాంతత



శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి డోయన్స్ కాలనీలోని విద్యాంజలి హైస్కూల్‌లో ఇంటర్నేషనల్ యోగా డేను శుక్రవారం నిర్వహించారు. ఆర్ట్స్ ఆఫ్ లివింగ్ ప్రతినిధులు విద్యార్థుల చేత యోగా ఆసనాలు వేయించారు. ధ్యానంతో మానసిక ప్రశాంతత కలుగుతుందని వివరించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎల్.నర్సింహారెడ్డి, స్కూల్ ప్రిన్సిపాల్ బాలత్రిపుర సుందరి, స్కూల్ అడ్వైజర్ ఎల్.మమతారెడ్డి, టీచర్స్, భారత్ వికాస్ పరిషత్ నమో గంగా గచ్చిబౌలి శాఖ ప్రతినిధులు పాల్గొన్నారు.



అవగాహన సదస్సు



అల్విన్‌కాలనీ: కూకట్‌పల్లి సర్కిల్ అల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని సిద్ధార్థ హైస్కూలులో దోమల నివారణలో భాగంగా ఫ్రై డే ..డ్రై డే ప్రోగ్రాం, దోమల వల్ల వ్యాపించే వ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంటమాలజి సూపర్‌వైజర్ నరసింహులు మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పరిసరాల శుభ్రత అవసరమన్నారు. చెరువులు, మురుగు గుంటల్లో దోమల నివారణ కోసం ఆయిల్‌బాల్స్ వేస్తున్నామన్నారు .పూలకుండీలు, కూలర్లు, నల్లా గుంతలు, సంపులు, బిల్డింగ్‌పై ప్లాస్టిక్ సింటెక్సు, ప్లాస్టిక్ డ్రమ్ములు, పగిలిపోయిన ప్లాస్టిక్ డబ్బాలు, బకెట్లులో ఎక్కువ రోజులు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. దోమల వల్ల డెంగ్యూ జ్వరం, మలేరియా, ఫైలేరియా, మెదడు వాపు, చికెన్‌గున్యా వంటి వ్యాధులు వ్యాప్తి చెందుతాయని విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిద్ధార్థ హైస్కూల్ హెడ్‌మాస్టర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

23 నుంచి కనకదుర్గమ్మ ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు

కూకట్‌పల్లి: కేపీహెచ్‌బీ కాలనీ రోడ్డు నంబర్ 2లో ఉన్న శ్రీ కనక దుర్గ శ్రీ సరస్వతిదేవి ఆలయం వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 23 ఆదివారం నుంచి 27వ తేది గురువారం వరకు పాంచరాత్ర శాస్త్రానుసారంగా భవంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు. 23వ తేదీ ఆదివారం సాయంత్రం 6 గంటలకు శ్రీ విష్ణు లలిత సహస్ర నామ స్తోత్ర పారాయణం, శ్రీ విష్వక్సేన ఆరాధన, స్వస్తి వచనము, ఋత్విగ్వరణము, రక్షాబంధనము, అనంతరం తీర్థప్రసాద వినియోగం ఉంటుందని తెలిపారు. భక్తులు పాల్గొనాలని కోరారు.

శ్రీ చైతన్య కాలేజీల్లో తనిఖీలు చేయాలి

ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మేంద్ర

గచ్చిబౌలి: విద్యార్థులకు నాణ్యత లేని ఆహారం అందిస్తున్న శ్రీ చైతన్య కళాశాలల్లో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేపట్టాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్‌లు డిమాండ్ చేశారు. కొండాపూర్‌లో శ్రీ చైతన్య కళాశాల(వాల్మీకి) క్యాంపస్‌ను అనధికారంగా నడిపిస్తూ కలుషిత ఆహారం అందించడంతో అక్కడ 30 మందికి పైగా విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని పేర్కొన్నారు. తక్షణమే అనుమతి లేని క్యాంపస్‌లను సీజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిణి మే 26న నోటీసులు జారీ చేసినా యథేచ్ఛగా అనుమతి లేకుండా క్యాంపస్‌లను నడిపిస్తున్నారని దుయ్యబట్టారు.

ఇళ్ల స్థలాలు కేటాయించాలని ధర్నా


తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న మహిళలు

శేరిలింగంపల్లి: ఇళ్ల స్థలాలు కేటాయించాలంటూ శుక్రవారం పేద మహిళలు శేరిలింగంపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. మియాపూర్ 100,101 సర్వే నెంబర్లలో ఉన్న హెచ్‌ఎండీఏ స్థలంలో గుడిసెలు వేసేందుకు ప్రయత్నం చేయడంతో పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వారు దీప్తి శ్రీనగర్ మీదుగా చందానగర్, శేరిలింగంపల్లికి ర్యాలీగా వచ్చి తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నాకు దిగారు. వెంటనే ప్రభుత్వం పేదలకు ఇళ్లస్థలాలు కేటాయించాలని సంగీత డిమాండ్ చేశారు.

WANTED LADY TEACHERS
HEAD MASTER / PRINCIPAL
High School : ENGLISH, PHYSICS, MATHS
Lower Class : SCIENCE, MATHS
Office Asst. & PET
Salary : 15,000 to 40,000
Forward your Resume to whatsapp or
KPHB COLONY 88853 43978 96409 33665

సిద్దులగుట్ట కమాన్ పనుల పరిశీలన

శంషాబాద్: పట్టణంలోని సిద్దులగుట్ట కమాన్ పనులను మున్సిపల్ వైస్‌చైర్మన్ బండి గోపాల్‌యాదవ్ శుక్రవారం పరిశీలించారు. కమాన్ పనులు వేగంగా కొనసాగుతున్న కారణంగా ఆలయానికి వచ్చే భక్తులు వాహనాలను కమాన్ వెలుపలే పార్కింగ్ చేయాలని ఆయన కోరారు. త్వరలోనే కమాన్ పనులు పూర్తి చేస్తామని తెలిపారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

ఎంపీకి చిత్రపురి వాసుల వినతి

మణికొండ: చిత్రపురి కాలనీలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని కాలనీ వాసులు కోరారు. శుక్రవారం మణికొండ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కె. నరేందర్‌రెడ్డి, బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షుడు సి.బీరప్ప ఆధ్వర్యంలో ఎంపీని కలిసిన వారు చిత్రపురి కాలనీలో తాగునీరు, పార్కుల అభివృద్ధి, వీధి దీపాలు, రోడ్లు తదితర సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ త్వరలోనే చిత్రపురి కాలనీని సందర్శించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీగా గెలుపొందిన విశ్వేశ్వర్‌రెడ్డిని వారు సన్మానించారు. కార్యక్రమంలో ఎల్ఐజీ, ఈడబ్ల్యూఎస్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్. సూర్యనారాయణ, నాయకులు రాజు, ఎం. శ్రీనివాస్, నాగబాబు, కృష్ణ, రవికుమార్‌రెడ్డి, రాంమూర్తి, బాలమురళికృష్ణ, డి. కృష్ణారెడ్డి, కె. శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

జీషాన్ హోటల్‌కు జరిమానా

బండ్లగూడ: బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు హోటల్స్‌లలో కార్పొరేషన్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కార్పొరేషన్ కమిషనర్ బి.శరత్‌చంద్ర అధికారులు, సిబ్బందితో కలిసి ఉదయం తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా జీషాన్ రెస్టారెంట్‌లో పాడైపోయిన బిర్యానీ సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు. కుళ్లిన చికెన్, మటన్, పాయ తయారీకి ఉపయోగించే మేక కాళ్లను సీజ్ చేసినట్లు తెలిపారు. హోటల్ యాజమాన్యానికి రూ.10 వేలు జరిమానా విధించామని,. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతమైతే హోటల్‌ను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

పట్టాదార్ పాస్‌పుస్తకాలు ఇప్పించాలి

శంషాబాద్ రూరల్: దశాబ్దాలుగా పరిష్కారానికి నోచుకోని భూములకు పట్టా పాసు పుస్తకాలు ఇవ్వాలని బాధిత రైతులు శుక్రవారం ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. మండలంలోని ఘాంసిమియాగూడకు చెందిన రైతులు కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో ఈ మేరకు తమ సమస్యలను విన్నవించుకున్నారు.

రేసింగ్‌కు పాల్పడితే క్రిమినల్ కేసులు

మాదాపూర్ ఏసీపీ శ్రీకాంత్


మాట్లాడుతున్న మాదాపూర్ ఏసీపీ శ్రీకాంత్

గచ్చిబౌలి: ఐటీ కారిడార్‌లో బైక్, కారు రేసింగ్‌లకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని మాదాపూర్ ఏసీపీ సీహెచ్.శ్రీకాంత్ హెచ్చరించారు. శుక్రవారం రాయదుర్గం పీఎస్‌లో బైక్ రేసింగ్‌లపై విలేకరుల సమావేశం నిర్వహించారు. మైనర్లు బైక్ రేసు చేసినట్లయితే తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామన్నారు. బైక్ రేస్‌ల కారణంగా వాహనదారులకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని, శబ్ద కాలుష్యంతో భయభ్రాంతులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ నెల 1వ తేదీ నుంచి ఇప్పటి వరకు నాలెడ్జ్ సిటీలోని టీ హబ్ జంక్షన్‌లో రేస్‌లు నిర్వహించిన 89 బైక్‌లు, రెండు కార్లను సీజ్ చేశామని తెలిపారు. 9 కేసులలో ఆరుగురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని, మరో నలుగురిని అరెస్ట్ చేయాల్సి ఉందన్నారు. బైక్, కారు రేస్‌లను అరికట్టేందుకు నిరంతరం చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో రాయదుర్గం ఇన్‌స్పెక్టర్ సీహెచ్.వెంకన్న, ఎస్ఐలు మన్మదరావు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక మండలం.. నేటికి సొంత భవనం



నూతన భవనం ఎదుట అధికారులు, ప్రజాప్రతినిధులు

జిన్నారం(పటాన్‌చెరు): గుమ్మడిదల ప్రత్యేక మండలంగా ఏర్పాటైంది. నూతన మండలంగా ఏర్పాటైనా ప్రభుత్వ కార్యాలయాలు మాత్రం అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. తాజాగా ఎంపీపీ కార్యాలయానికి సొంత భవనం సమకూరింది. ఐదేళ్ల క్రితం గుమ్మడిదల మండలంగా ఏర్పడినా అప్పటి నుంచి ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనంలో కొనసాగుతున్నాయి. స్థానికంగా ఉన్న వర్తక సంఘం భవనంలో ఎంపీపీ కార్యాలయం, పాత గ్రామ పంచాయతీ భవనంలో తహశీల్దార్ కార్యాలయం, రైతు భవనంలో వ్యవసాయశాఖ కార్యాలయం ఉన్నాయి. బొంతపల్లిలోని ఓ పరిశ్రమకు చెందిన ప్రైవేటు భవనంలో పోలీస్‌స్టేషన్, మరిన్ని ప్రభుత్వ కార్యాలయాలు అరకొర వసతులున్న భవనాల్లో కొనసాగుతున్నాయి. దీంతో ప్రజలు, అధికారులు ఇబ్బందులు పడుతున్నారు. ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, ఎంపీపీ సద్ది ప్రవీన, జెడ్పీటీసీ కుమార్‌గౌడ్‌లు ప్రత్యేక చొరవ తీసుకుని సీఎస్ఆర్ నిధులు రూ.60లక్షలతో ఎంపీపీ కార్యాలయానికి సొంత భవనాన్ని నిర్మించుకున్నారు. భారీ సమావేశ మందిరం, అధికారులకు ప్రత్యేక ఛాంబర్లను నిర్మించారు.

కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం

గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి


కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న నానక్‌రాంగూడవాసులు

రాయదుర్గం: గచ్చిబౌలి డివిజన్‌లోని కాలనీలు, బస్తీల్లో మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తామని గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి స్పష్టం చేశారు. నానక్‌రాంగూడలో ప్రజా సమస్యలపై నిర్వహించిన బస్తీబాటలో ఆయన శుక్రవారం పాదయాత్ర నిర్వహించి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భూగర్భ డ్రైనేజీ, మంచినీటి సరఫరా, సీసీ రోడ్డు పనులు , ఇతర సమస్యలపై స్థానికులు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బస్తీబాటలో ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలని సూచించారు. డీఈ విశాలాక్షి, ఏఈ జగదీష్, సీనియర్ నాయకులు శివసింగ్, మీన్‌లాల్, కై లాష్‌సింగ్, ప్రకాశ్‌సింగ్, మల్లేష్, సంతోష్‌సింగ్, శ్రీకాంత్‌రెడ్డి, గోపాల్ బబ్లూసింగ్, రేష్, మాధవరెడ్డి, అనంత్‌రెడ్డి పాల్గొన్నారు.

డిప్యూటీ కమిషనర్‌ను కలిసిన కార్పొరేటర్

శేరిలింగంపల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రజనీకాంత్‌రెడ్డిని గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్‌లో పెండింగ్ పనులు, ప్రస్తుతం జరుగుతున్న పనులు త్వరగా పూర్తి చేయాలని, అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. నల్లగండ్ల హుడా, రాయదుర్గం,ఖాజాగూడ, డిఫెన్స్‌కాలనీ, నానక్‌రాంగూడలో డ్రైనేజీ, తాగునీటి సమస్యను పరిష్కరించాలని, రోడ్ల నిర్మాణంపై దృష్టి పెట్టాలని కోరారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు. అనంతరం ఆయన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్‌ను కూడా కలిసి నెలకొన్న సమస్యలపై చర్చించారు.

నల్లగండ్ల మార్కెట్‌లో వాటర్ ప్లాంట్ ప్రారంభం



శేరిలింగంపల్లి: హెచ్‌ఎస్‌బీసీ ఇండియా, ది సోషల్ ల్యాబ్, యునైటెడ్ వే ముంబై సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నల్లగండ్ల కూరగాయల మార్కెట్‌లో ఏర్పాటు చేసిన ఉచిత సేఫ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్‌ను కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగేందర్‌యాదవ్ మాట్లాడుతూ మంచినీరు ఎంతో అవసరం అని ,స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో రామచంద్రమూర్తి, కాశీ విశ్వనాథం, బీఆర్ఎస్ నాయకులు వీరేశంగౌడ్, రవీందర్‌రావు, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఖాజా పాష, ప్రతినిధులు అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

పట్టుదలతో చదవాలి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): విద్యార్థులు పట్టుదలతో చదివితే అనుకున్న లక్ష్యాన్ని ఛేదించవచ్చని క్లాస్‌మేట్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు రాఘవేందర్ అన్నారు. శుక్రవారం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ తెలంగాణ మోడల్ పాఠశాలలో, రామచంద్రాపురం పట్టణంలోని జిల్లాపరిషత్ పాఠశాలలో 10వతరగతి, ఇంటర్మీడియట్‌లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను క్లాస్‌మేట్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానించి నగదు బహుమతిని అందించారు.

డంపింగ్ యార్డ్ వద్దంటూ ఆందోళన

జిన్నారం(పటాన్‌చెరు): గుమ్మడిదల మండలంలోని ప్యారానగర్ శివారులో ఏర్పాటు చేయనున్న డంప్ యార్డ్ కోసం శుక్రవారం హెచ్‌ఎండీఏ అధికారులు గుమ్మడిదల గ్రామం లో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. హెచ్‌ఎండీఏ అధికారులతో పాటు జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా అధికారులు డంపు యార్డ్ ఏర్పాటు చేయడం వల్ల ఎలాంటి ఇబ్బందులు కలగవనే విషయాన్ని గ్రామస్తులకు చెప్పేందుకు ప్రయత్నించగా ప్రజలు తమ ప్రాంతంలో డంపు యార్డ్ వద్దు అని తెగేసి చెప్పారు. నర్సాపూర్– మెదక్ హైవేపై గ్రామస్తులు, పార్టీల నాయకులు బైఠాయించారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని అధికారులు చెప్పటంతో ప్రజలు ధర్నా విరమించారు.

పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలి


చందానగర్ సర్కిల్ ఈఈకి వినతి పత్రం అందజేస్తున్న పూజితగౌడ్, జగదీశ్వర్‌గౌడ్

హఫీజ్‌పేట్: మాదాపూర్, హఫీజ్‌పేట్ డివిజన్లలో మంజూరైన పనులను త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలంటూ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి జగదీశ్వర్‌గౌడ్ వినతిపత్రం అందజేశారు. శుక్రవారం చందానగర్ సర్కిల్ 21 కార్యాలయంలో ఈఈ, డీఈలను హఫీజ్‌పేట్ డివిజన్ కార్పొరేటర్ పూజితగౌడ్‌తో కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ తమ దృష్టికి వచ్చే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత


మంజూరు పత్రాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

రాయదుర్గం: గచ్చిబౌలి డివిజన్‌లోని ఖాజాగూడకు చెందిన రమేష్‌బాబు వైద్య చికిత్సకు సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన రూ.12వేలను బాధిత కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే గాంధీ శుక్రవారం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి సీఎంఆర్ఎఫ్ ఆపన్న హస్తంలాఆదుకుంటున్నదన్నారు. కార్య క్రమంలో బీఆర్ఎస్ నాయకులు జోగిపేట భాస్కర్, బసవయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

నీట్ పరీక్షను రద్దు చేయాలి

మియాపూర్: నీట్ పరీక్ష లీకేజీకి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని ఏఐఎఫ్‌డిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పెద్దారపు రమేష్ అన్నారు. శుక్రవారం అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశం మియాపూర్ ఎంఏ ఆఫీసులో మురళి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీట్ ఫలితాలు తప్పులతడకగా ఉన్నాయన్నారు. దేశంలో వివిధ యూనివర్సిటీలకు ఒకే పరీక్షా విధానం సరైనది కాదన్నారు. నూతన జాతీయ విధానం– 2020 ప్రకారం ప్రవేశ పరీక్షలను సెంట్రలైజేషన్ చేయడం ద్వారా గ్రామీణ ప్రాంత విద్యార్థులు నష్టపోతున్నారని, దేశ వ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనలను దృష్టిలో పెట్టుకుని పరీక్షను రద్దు చేసి తిరిగి నిర్వహించాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో నాగార్జున, కన్వీనర్ సావిత్రి, జన్ను రమేష్, కుమార్, నాగరాజు పాల్గొన్నారు.

హెచ్‌సీయూలో విద్యార్థి సంఘాల ఆందోళన

ఎన్‌టీఏ దిష్టిబొమ్మ దహనం



రాయదుర్గం: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ ప్రధాన గేటు ముందు శుక్రవారం సాయింత్రం పలు విద్యార్థి సంఘాల సభ్యులు ఆందోళనకు దిగారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎన్‌టీఏ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఆందోళనలో ఏఐఓబీసీఎస్‌ఏ, ఏఎస్ఏ, బీఎస్ఎఫ్, డీఎస్‌యూ విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీహెచ్‌డీ ఎంట్రెన్స్ పరీక్షను విడిగా నిర్వహించాలని నినాదాలు చేశారు. ఏఐఓబీసీఎస్ఏ జాతీయ అధ్యక్షుడు కిరణ్‌కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు శివకుమార్ మాట్లాడుతూ నీట్, నెట్ పరీక్షల్లో జరిగిన అవకతవకలపై పూర్తి స్థాయి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీకేజీలపై పూర్తి దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. యూజీసీ నెట్‌ను రద్దు చేసి దేశ వ్యాప్తంగా ఉన్న యూనివర్శిటీల్లో పీహెచ్‌డీ ఎగ్జామ్స్ కండక్ట్ చేసేలా ప్రభుత్వం చూడాలని వారు డిమాండ్ చేశారు.

తెలంగాణ సిద్ధాంత కర్త జయశంకర్‌కు ఘన నివాళి


ఖాజాగూడలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ..


లింగంపల్లి సర్కిల్ వద్ద .. నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి: లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి సర్కిల్‌లో తెలంగాణ సిద్ధాంత కర్త జయశంకర్ వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. జయశంకర్ విగ్రహానికి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ ఉద్యమంలో ఆయన పాత్ర కీలకమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ గౌరవాధ్యక్షులు వీరేశంగౌడ్, మాజీ కౌన్సిలర్లు రవీందర్‌రావు, మోహన్‌గౌడ్, నాయకులు కొండల్‌రెడ్డి, శ్రీనివాస్‌రాజ్, కృష్ణారెడ్డి, రాంచందర్‌యాదవ్, శ్రీకళ తదితరులు పాల్గొన్నారు.

ఖాజాగూడలో..

రాయదుర్గం: తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం ఖాజాగూడలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మాజీ కార్పొరేటర్‌సాయిబాబా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన బాటలో అందరూ నడవాలన్నారు. బీఆర్ఎస్ నాయకులు సతీష్‌ముదిరాజ్, నారాయణ, రమేష్‌గౌడ్, తాహెర్ ,త్రివేణ్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి,
వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు
మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9912225462